వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## గట్టు వెంకటేశ్వరస్వామి ఆలయంలో శయనోత్సవం



## చంద్రబాబును కలిసిన బాలసుబ్రమణ్యం -బత్యాలతో ఎలాంటి విభేదాలు లేవు



రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

## కడప తహశీల్దారు ఇల్లు... కార్యాలయంలో ఏసీబీ సోదాలు

### పలు విలువైన పత్రాలు స్వాధీనం

### రూ.36లక్షలు నగదు గుర్తించిన ఏసీబీ అధికారులు



కడప క్రైమ్, మార్చి 30 ప్రభాతవార్తః

కడప తహశీల్దారుగా పనిచేస్తున్న శివప్రసాద్ ఇల్లు,కడప తహశీల్దారు కార్యాలయంలో శనివారం విజయవాడ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు.తిరుపతి జిల్లా రేణిగుంట నుంచి ఇటీవల కడప తహశీల్దారుగా శివప్రసాద్ బదిలీపై వచ్చారు. కడప ద్వారకానగర్‌లోని అపార్టుమెంటులోని మూడవ అంతస్తులో నివాసం ఉంటున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారన్న ఆరోపణలు రావడంతో విజయవాడ ఏసీబీ బందం శనివారం సోదాలను నిర్వహించారు. రేణిగుంట, తిరుపతి, బెంగుళూరు, కడప నాలుగుచోట్ల ఏక కాలంలో సోదాలు నిర్వహించినట్లు ఏసీబీ అధికారులు నిర్వహించారు. గతంలో రేణిగుంట తహశీల్దారుగా పనిచేస్తూ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫిబ్రవరి 5న కడపకు బదిలీ అయ్యారు, రేణిగుంట తహశీల్దారుగా ఉన్నప్పుడు ప్రభుత్వ భూములకు పట్టాలు ఇవ్వడం,. అసైన్‌మెంటు, డీకేటీ భూములకు నిరభ్యంతర ఎన్‌ఓసీ సర్టిఫికేట్లు ఇవ్వడం నో అబ్జక్షన్ సర్టిఫికేట్లు ఇవ్వడం పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈనేపథ్యంలోనే కడప ద్వారక నగర్‌లోని ఆయన నివాసం ఉంటున్న ఇంటిని సోదాలు చేయగా ఎన్నికల ఖర్చు నిమిత్తం రూ.59లక్షలు నగదు డ్రా చేసినట్లు అధికారులు వెల్లడించారు. అందులో కొంత నగదు ఖర్చుచేసి మిగిలిన రూ.36లక్షలను తన నివాసంలోనే భద్రపరిచినట్లు సమాచారం, అలాగే మరో బందం కడప తహశీల్దారు కార్యాలయంలో కూడా తనిఖీలు చేపట్టారు.ఈసోదాలు సాయంత్రం వరకు కొనసాగుతాయని అధికారులు తెలియజేశారు.

## నీరు, పరిశ్రమలు, తగిన మౌళిక వసతులతో

# రాయలసీమను కోనసీమగా మారుస్తా

### టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు



ప్రొద్దుటూరు, మార్చి 30, ప్రభాతవార్త:

రాయలసీమలో నీరు, పరిశ్రమలు తగిన మౌళిక వసతులు ఏర్పాటు చేసి కోనసీమగా మారుస్తానని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సార్వత్రిక ఎన్నికలప్రచారంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజాగళం నేపథ్యంలో ఆయన ప్రొద్దుటూరులో రోడ్ షో నిర్వహించారు. అనంతరం పుట్టపర్తి కూడలిలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. జగన్ ప్రభుత్వ అరాచకపాలనకు ప్రజా వ్యతిరేకత ప్రొద్దుదూరు రోడ్ షో అద్దం పడుతుందన్నారు. రాయలసీమలోనే ప్రొద్దుటూరు అతిపెద్ది వ్యాపార కేంద్రంగా ఉందన్నారు. కడప జిల్లాలో అన్ని వర్గాల మధ్యతు తెలుగుదేశం పార్టీకి పెరుగుతోందనిఅన్నారు. రాష్ట్రంలో టిడిపి కేంద్రంలో ఎన్డీఓ కూటమి ఆన్‌స్టాపబుల్‌గా నిలుస్తోందన్నారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పాలన చేసిన జగన్ రాయలసీమకు ఏం చేశారని ప్రశ్నించారు. కనీసం ప్రొద్దుటూరు, పులివెందులకుఅయినా చేశారా అని నిలదీశారు. జమ్మలమడుగులో ఉక్కు ఫ్యాక్టరీకి రెండు సార్లు శంఖుస్థాపన చేసిన ఘనుడు జగన్ అన్నారు. తాను అధికారంలో ఉండి ఉంటే ఇప్పటికే ఒక ఫ్యాక్టరిని ప్రారంభించేవాడినని తెలిపారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల గురించి ఏమైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. హింస, హత్య పెత్తందారి రాజకీయాలు దాడులు, తప్పుడు కేసులు వైసీపి అజెండా అయితే నీరు, పరిశ్రమలు, ప్రాజెక్టులు, ఉద్యోగ ఉపాధిఅవకాశాలు, తగిన మౌళిక వసతులు కల్పించడమే టీడీపి అజెండా అన్నారు. పులివెందుల సైతం జగన్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. జగన్‌పై జనంలో విపరీతమైన వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. రాష్ట్రంలో టిడిపి నాయకులనుసరెండర్ చేసుకునే ప్రయత్నం వైసీపీ చేస్తుందన్నారు. కరుడు కట్టిన టిడిపి కార్యకర్తలు అలాంటి చర్యలకు లొంగకుండా గట్టిగా నిలబడ్డారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో తిరిగి జగన్ అధికారం చేపడితేపేదవారికి న్యాయం జరగదని, వ్యతిరేక ఓటు చీలనివ్వనని జనసేన అధినేత పవన్‌కళ్యాన్ పొత్తులకు ముందుకు వచ్చారని కొనిఆడారు. రాష్ట్రాన్ని 12లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయేలా జగన్ పాలన ఉందన్నారు.కడప ఉక్కు ఫ్యాక్టరీ ప్రారంభించి ఉంటే అనేకమందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రభుత్వానికి ఆదాయం పెరిగేదన్నారు. అందుకే తన పాలనలో కియా మోటార్ స్థాపించి అనేకమందికి ప్రత్యక్షంగానూ,పరోక్షంగానూ ఉపాధి కల్పించామన్నారు. కియో మోటార్‌లాంటి పరిశ్రమలు తేవడం టిడిపి బ్రాండ్ అని, ప్రజలను మోసం చేయడం జగన్ బ్రాండ్ అని విమర్శించారు. రాష్ట్రంలో జగన్ అరాచకపాలన వల్ల కప్పం కట్టలేక పరిశ్రమలుతరలిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. సీమ గతిని మార్చాలంటే నీరు, విద్య, పరిశ్రమలు, మౌళిక వసతుల ఏర్పాటు చేస్తేనే రాయలసీమ కోనసీమను అధిగమిస్తుందన్నారు. కోనసీమలో 2పంటలే పండితే రాయలసీమలో అనేకపంటలు పండించవచ్చు అన్నారు. ఒక్క అవకాశం ఇవ్వండి అంటూ ముద్దులు పెట్టి ప్రజలను మోసం చేసి రాయలసీమలో 52స్థానాలను గానూ 49స్థానాలలో వైసీపీని గెలిపించిన ప్రజలకు ఏమి వరగబెట్టావని, ఎన్ని ఎకరాలకునీరు అందించావని ప్రశ్నించారు. కేవలం వివేకా హత్య కేసులో నిందితుడు అయిన అవినాష్‌ను కాపాడుకోవడానికి ఆలోచించాడు తప్ప ప్రజల గురించి ఆలోచన చేసిన పాపాన పోలేదన్నారు. వైసీపీ పాలనలో సాగునీటిప్రాజెక్టులను ముష్టి వేసినట్లు 2వేల కోట్లు ఖర్చు పెట్టిన ఘనుడు జగన్ అయితే టిడిపి పాలనలో గండికోట పూర్తి ,చేసి పులివెందులకు సాగునీరు అందించడమే కాకుండా రాష్ట్రంలో 12వేల కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. జాతీయప్రాజెక్టు పోలవరం పూర్తి చేయడం నా కల అన్నారు. అందుకే 72శాతం ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని తెలిపారు. అంతేకాకుండా గోదావరి నీళ్లతో రాయలసీమను సస్యశ్యామలం చేసే దిశగా పట్టిసీమ ప్రాజెక్టును పూర్తి చేశామన్నారు.తాను అధికారంలో ఉండి ఉంటే గోదావరి నుంచి బేతంచర్లకు నీరు తెచ్చి రాయలసీమ రైతుల గతిని మార్చేవాడినని అన్నారు. కానీ దుర్మార్గుడు ప్రజలను నమ్మించి గొంతు కోశారని జగన్‌పై విరుచుకుపడ్డారు. మనవాడు అనిఇంకా మీరు ఆలోచిస్తే నష్టపోతామని అన్నారు. రాష్ట్రంలో మద్యం ధరలు పెంచి నకిలి మద్యాన్ని విక్రయిస్తూ ప్రజల రక్తాన్ని తాగే జలగలా మారారని ఆయన దుయ్యపట్టారు. రాష్ట్రంలో సమాజాన్ని నాశనం చేసి యువతను పెడదోవపట్టించే గంజాయి, స్మగ్లింగ్‌లను జగన్ ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. జగన్ పాలనలో యువత డ్రగ్స్‌కు అలవాటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల పేరుతో 10రూపాయలు ఇచ్చి ప్రజలవద్ద నుండి 100రూపాయలు లాగుతున్నారని విమర్శించారు. ప్రజలు ఆలోచించాలని చైతన్యవంతులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కరెంట్ బిల్లు 200రూపాయల నుండి 1000రూపాయలకు పెరిగిందన్నారు. జగన్ అవినీతి అసమర్ధ పాలనకు నిదర్శనమని అన్నారు. ఇసుక తప్పుడు విధానాలతో భవననిర్మాణకార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. హూ కిల్డ్ బాబాయ్ మీ చిన్నాన్నను ఎవరూ చంపారో జగన్ సమాధానంచెప్పి ప్రజలను ఓటు అడగాలని అన్నారు. జగన్ చెల్లి సునీతమ్మ అడుగుతోంది నాన్న వివేకానందరెడ్డిని చంపిన వారికి శిక్ష వేసి న్యాయం చేయడం అన్న అని అంటుంటే నిందితుడికి ఎంపీగా పోటీ చేయించి ఓటు అడుగుతున్నావంటేప్రజలకు ఏమి న్యాయం చేస్తావని ఆయన నిలదీశారు. సీబీఐకి సహకరిస్తే జగన్ పేరు కూడ బయటపడుతుందని అన్నారు. దొంగే దొంగ అని అరిచినట్లుగా జగన్ వ్యవహార శైలి ఉందన్నారు. జగన్‌కు ముఖ్యమంత్రిగా ఉండటానికిఅర్హత ఉందా అని ప్రశ్నించారు. నాది విజన్ అయితే జగన్‌ది పాయిజన్ అని విమర్శించారు. మహిళల భవిష్యత్తు కోసం టిడిపి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారం చేపడితే తల్లికి వందనంపేరుతో ప్రతి మహిళకు 1500నగదు 2లో

## కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటుచేస్తాం

### దారితప్పిన అరాచక లంచగుండె పాలనను మట్టి కరిపించడానికే ప్రత్యేక రాజకీయాలలో పోటీచేస్తున్నా

### ఉమ్మడి చివరి ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంటు బీజేపీ, తెదేపా, జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి



పీలేరు, మార్చి 30 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని కలికిరిలో నరేంద్రమోడీ సారధ్యంలో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రానుందని ఉమ్మడిఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీలో చేరిన తరువాత బీజేపీ రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించడంతో కలికిరి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటు పరిధిలోని 7 నియోజకవర్గాల ఎమ్మెల్యే అభ్యర్థులతో మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ సీఎం మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో దాడులు, దౌర్జన్యాలు అక్రమ కేసులతో భయబ్రాంతులు సష్టిస్తూ ప్రతిపక్షాలపై పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎన్నో ప్రభుత్వాలు మారాయి, ఎంతో మంది సీఎం చూశాము, ఇలాంటి మోసపూరిత ప్రభుత్వాన్ని ఎప్పుడు చూడలేదన్నారు.అక్రమ మైనింగ్, ఇసుక,భూ అక్రమాలు చేస్తూ ప్రజాధనం కోట్లు కొల్లగొడుతూ ఓట్లుకొనాలని చూస్తున్న నాయకులకు రాష్ట్ర ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందన్నారు.పదేళ్ల తరువాత నల్లారి సోదరులు కిరణ్‌కుమార్‌రెడ్డి, కిశోర్‌కుమార్‌రెడ్డి ఒకేవేదికపైకి వచ్చారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీజేపీ, తెదేపా, జనసేన కూటమి ఒకటైయ్యాయని మూడు పార్టీలు బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో తెదేపా, జాతీయనేత కిశోర్‌కుమార్‌రెడ్డి, రాయచోటి అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి, పుంగనూరు అభ్యర్థి చల్లారామచంద్రారెడ్డితంభళ్లపల్లె అభ్యర్థి జయచంద్రారెడ్డి, మదనపల్లె అభ్యర్థి షాజహాన్‌బాషా, తెదేపా, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన వీఆర్వో



పీలేరు, మార్చి 30 ప్రభాతవార్తః

ఓ రైతు నుంచి లంచం తీసుకుంటూ వీఆర్వో ఏసీబీకి చిక్కిన సంఘటన పీలేరులోచోటుచేసుకుంది. శాసన సభ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల విధుల నిర్వహణపై శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణకార్యక్రమం జరిగింది.ఈశిక్షణ కార్యక్రమానికి హాజరైన కేవిపల్లె మండలం సొరకాయలపేట సచివాలయం వీఆర్వో ఊటుకూరుయల్లయ్యకూడా హాజరైయ్యారు. కవి.పల్లె మండలం గోరంట్ల పంచాయతీ బసిరెడ్డిగారిపల్లె వడ్డిపల్లెకు చెందిన రైతు కోటకొండ మల్లయ్య తన అనుభవంలోని డీకేటీ భూమికి చెందిన మూడు నెంబర్లనుపట్టాదారు పాసుపుస్తకంలో ఎక్కించడం కోసం వీఆర్వో రూ.9వేలు లంచం ఇవ్వాలని డిమాండు చేశారని చివరకు రూ.5వేలు లంచం ఇవ్వడానికి రైతు ఖరారు చేసుకున్నాడనిఏసీబీ బందం తెలిపింది. లంచం ఇవ్వడం ఇష్టం లేని ఆరైతు తమను ఆశ్రయించారన్నారు. దీంతో పథకం ప్రకారం శనివారం పీలేరు శిక్షణ కేంద్రం వద్ద రైతు వీఆర్వోకు రూ.5వేలులంచం ముట్టజెప్పాడన్నారు. కడప ఏసీబీ డీఎస్పీ గిరిధర్ ఆదేశాలు మేరకు తమ బందం అక్కడే కాపు కాసి వీఆర్వోను రెడ్ హ్యాండెడ్‌గా నగదుతో సహా పట్టుకున్నామన్నారు. అనంతరం నిందితుడిని తదుపరి విచారణ నిమిత్తం కేవి.పల్లె మండలం సొరకాయలపేట సచివాలయానికి తీసుకెళ్లామనిచెప్పారు. ఈసందర్భంగా రైతుకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుని నిందితుడిని నెల్లూరు ఏసీబీ కోర్టులో హాజరుపరచడానికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈదాడిలో పాల్గొన్న ఏసీబీ బందంలో ఇద్దరు సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాయచోటి అభివృద్ధికి తెలుగుదేశం పార్టీని గెలిపించండి - మండిపల్లి



రాయచోటి, మార్చి 30, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాయచోటి పట్టణం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తుందని రాయచోటి నుంచి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కోరారు. శనివారం 24,25 వారర్డులలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు ప్రచారం చేస్తూ ముందుకు కొనసాగుతున్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి రాయచోటి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సందర్భంగా 25 వార్డుకు చెందిన మహిళలు మాట్లాడుతూ నాలుగు సార్లు శ్రీకాంత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపిస్తే చేసింది ఏమీ లేదన్నారు. వీధులలో మురికి కాలువలు ఉప్పొంగి రోడ్డుపైకి మురుగునీరు వచ్చి దుర్వాసనకు ప్రజలు రోగాల బారిన పడుతున్నా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ఈసారి టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించుకుంటే మీ సమస్యలన్నీ తీరడమే కాకుండా రాయచోటి అభివృద్ధితో పాటు ఆంధ్రప్రదేశ్ కూడా అభివృద్ధి చెందుతుందని, యువతకు ఉద్యోగ అవకాశాలు, సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. రంజాన్ తోఫా, సంక్రాంతి కానుకలు లాంటి పథకాలు తిరిగి అమలులోకి వస్తాయని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, కౌన్సిలర్, అర్చన విద్యా సంస్థల కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ సంజీవరెడ్డి, బేపారి జాఫర్‌వలి, మాజీ కౌన్సిలర్ నగేష్, ఈనాడు ప్రసాద్, భాస్కర్, సుధాకర్, స్టాంపుల ప్రసాద్, మస్తాన్, అక్కులప్ప తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పులివెందులలోనే ఉంటూ.. కార్యకర్తలకు అండగా ఉంటా

4లో



## చంద్రబాబు సభను దిగ్విజయం చేసినందుకు కృతజ్ఞతలు

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరద



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త: శనివారం జరిగిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న సభకు భారీగా జన సమీకరణ వచ్చిన తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ,భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు, ప్రజలు అందరూ మండుటెండను లెక్క చేయకుండా నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం చివరి వరకు విని సభను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వకధన్యవాదాలు తెలుపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## కూటమి అభ్యర్థి గెలుపునకు నాయకులు కీలకంగా పనిచేయాలి

### : అభ్యర్థి విషయంలో నెలకొన్న గందరగోళ పరిస్థితులను ప్రజలకు వివరించాలి

బద్వేలు, మార్చి 30 ప్రభాతవార్త :

బద్వేలు నియోజకవర్గంలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతల పొత్తులో భాగంగా అభ్యర్థి బొజ్జా రోశన్నకు కేటాయించిన విషయం తెలిసిందే.



# కమ్మ సామాజిక వర్గమంతా షాజహాన్‌బాషాకే మద్దతు

## సామాజిక వర్గం నాయకులు వెల్లడి

మదనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :

సార్వత్రిక ఎన్నికల్లో మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి కమ్మ సామాజిక వర్గమంతా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషాకే సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆ సామాజిక వర్గం నాయకులు వెల్లడించారు. శనివారం పట్టణంలోని షాజహాన్‌బాషా నివాసం వద్ద ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, గంగారపు గౌతంరెడ్డి, ఆర్‌జె.వెంకటేష్, రాటకొండ మధుబాబు, గుర్రప్పనాయుడు, నవీన్‌చౌదరిలు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ జాతీయ నాయకులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం టిడిపి గెలుపుకు నియోజకవర్గంలోని కమ్మ కులస్థులు అందరూ ఐక్యంగా పనిచేస్తామన్నారు. గతంలో ఐదు పర్యాయాలు నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థులకే టిడిపి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిందన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో టిడిపి అధినేత మైనార్టీ నాయకునికి టికెట్టు కేటాయించడం వల్ల రాష్ట్రం పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కమ్మ సామాజిక వర్గమంతా సంపూర్ణంగా పనిచేస్తామన్నారు. రెండు రోజుల క్రితం వైకాపా నాయకులు మాట్లాడుతూ మైనార్టీలు, కమ్మసామాజికి వర్గంకు చెందిన వారు చంద్రబాబుసభకు హాజరు కాలేదని చెప్పడం వీడ్డూరంగా ఉందన్నారు. కమ్మ కులస్థులు అందరూ ఎన్నికల్లో షాజహాన్‌బాషాను ఆదరించి గెలుపుకుకృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజన్ వెంకటరమణ, చలపతినాయుడు, రామక్రిష్ణ, బాబునాయుడు, మార్పూరిరమేష్, సోమశేఖర్ నాయుడు, పురుషోత్తం, అధికసంఖ్యలో కమ్మ సామాజిక వర్గం నాయకులు పాల్గొన్నారు.



# చంద్రబాబు సమక్షంలో

## టిడిపిలో చేరిన సర్పంచ్ శివచంద్రా రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 30, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి ఆయన కుమారుడు కొనిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలు టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సమక్షంలోటిడిపిలో చేరారు. సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి వైసీపీలో క్రియా శీలక నాయకుండిగా వైసీపీ అధినేత జగన్‌మోహన్ రెడ్డికి అత్యంత అనుచరులుగా ఉన్నారు. స్థానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డితో విభేధించి వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించారు. రాచమల్లుకు టికెట్ కేటాయిస్తే ఆయన విజయానికి సహకరించనని అధిష్టానానికి తెగేసి చెప్పాడు. కానీ అధిస్టానం రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి టికెట్ కేటాయించిన కారణంగా శివచంద్రా రెడ్డిఆయన అనుచరులు టిడిపిలో చేరాలని నిర్ణయించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు.రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టే దిశగా అందరూ కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## చంద్రబాబును కలిసిన

## తెలుగు యువత నాయకులు నల్లబోతుల నాగరాజు



ప్రొద్దుటూరు, మార్చి 30, ప్రభాతవార్త: రాబోయే సార్వత్రిక ఎన్నికల ప్రచార నేపధ్యంలో శనివారం ప్రజాగళం సభలో పాల్గొనేందుకు వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర తెలుగు యువతనాయకులు నల్లబోతుల నాగరాజు కలిశారు. ఈ సందర్భంగా చంద్రబాబుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. రాబోయే ఎన్నికలలో టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి గెలుపుకు కృషి చేయాలని యువతకుపిలుపునిచ్చినట్లు నాగరాజు తెలిపారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాలి



దువ్వూరు, మార్చి 30, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్ధనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని నియోజకవర్గం ఎన్నికల అధికారి చంద్రమోహన్ అన్నారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సభాభవన్‌లో దువ్వూరు మండలానికి సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్, తనిఖీ బృందాలు బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించిన అధికారులు ఎప్పటికప్పుడూ గ్రామాల్లో పర్యటిస్తూప్రవర్ధనా నియమావళి సక్రమంగా అమలుచేయాలన్నారు. తనిఖీ కేంద్రాల వద్ద నిఘా పెంచాలన్నారు. ఓటర్ల జాబితా సక్రమంగా రూపొందించేవిధంగా చూడవలసిన బాధ్యత బీఎల్‌ఓలపై ఉందన్నారు. ఈ సమావేశంలోతహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీఓ సుగుణ శ్రీ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్‌రెడ్డి పార్టీకి

# కష్టపడే వారిని కష్టాలకు గురి చేశారు

### - అందుకే వైసిపికి రాజీనామా - మదన్‌మోహన్‌రెడ్డి

### - మండిపల్లికి మద్దతు



రాయచోటి, మార్చి 30, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పార్టీకి కష్టపడే వారిని కష్టాలకు గురి చేశారని, అందుకు నిరసనగా వైసిపి రాష్ట్ర యువజన విభాగపు ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్‌రెడ్డి ఆయన సతీమణి, మున్సిపల్ కౌన్సిలర్ లక్ష్మి శనివారం వైఎస్ఆర్‌సిపి పార్టీకి రాజీనామా చేశారు. రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరి సంఘీభావం తెలిపారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో తాను తమ కుటుంబ సభ్యులు నా అభిమానలంతా రాంప్రసాద్‌రెడ్డి గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని మదన్‌మోహన్‌రెడ్డి ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం




ప్రొద్దుటూరు, మార్చి 30, ప్రభాతవార్త: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు శ్రీ కృష్ణాలయ యాదవ సేవాసమితి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో కొన్ని నెలలుగా ప్రతి శనివారం మరియుపౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం పాత బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగాసుమారు 1000మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ సంతృప్తికరంగా భోజనం చేసి తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చల్లా రాజగోపాల్ యాదవ్ మరిన్ని సేవా కార్యక్రమాలుచేసి ప్రజల గుండెల్లో నిలిచిపోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్‌యాదవ్, మూరబోయిన శ్రీనివాస్‌యాదవ్, సీతంపల్లి రమణ, జయచంద్ర, నల్లం రవిశంకర్, శివ, బోడె ప్రసాద్, యేసునాధ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 10మద్యం సీసాలు స్వాధీనం

దువ్వూరు, మార్చి 30, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఇడమడక తనిఖీ కేంద్రం వద్ద శనివారం వివిధ వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వాహణంలో 10మద్యం సీసాలు సుమారు 8లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐశ్రీనివాసులు తెలిపారు. విధుల్లో బాగంగా వాహనాల తనిఖీ చేపట్టామని ప్రొద్దుటూరుకు చెందిన ఒక వ్యక్తి బ్యాగులో తెలంగాణాకు సంబంధించి 10మద్యం సీసాలు ఉన్నట్లు గమనించామన్నారు. అతనిపై కేసు నమోదుచేసిదర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి

# అభివృద్ధి అందరికి పరిచయం చేస్తా-పుట్టా



ఖాజీపేట, మార్చి 30, ప్రభాతవార్త: ఖాజీపేట మండలం బి.కొత్తపల్లె పంచాయతీ కుమ్మరికొట్టాల నందు మైదుకూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం నాడు బాబు ష్యూరిటిభవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నేడు రెండు సార్లు ఓడిపోయానని, ఈ సారి నాకు ఒక అవకాశం ఇవ్వండని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన గడప గడపకు తిరుగుతూ తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మిని మేనిఫెస్టోలోని సూపర్‌సిక్స్ గ్యారంటీలను కరపత్రాల ద్వారా ఇంటింటికి వెళ్లి పథకాల గురించి బీసీ డిక్లరేషన్‌గురించి వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి ఇంటికి దీపం పథకం కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఆడబిడ్డ నిధి కింద 18సంవత్సరాలునిండిన ప్రతి స్త్రీకి 1500చొప్పున ప్రతి నెల అకౌంట్‌లో జమచేయడం, ఇంట్లో ఎంతమంది పిల్లల చదువుతుంటే అందరికి 15వేల రూపాయలు తల్లికి వందనం కింద జమచేయడం, అన్నదాన పథకం కింద రైతులకు సంవత్సరానికి20వేల రూపాయలు రైతుల అకౌంట్‌లో జమ చేయడం జరుగుతుందని, అదేవిధంగా బిసి డిక్లరేషన్‌లో భాగంగా బీసీలకు 50సంవత్సరాలకే 4000రూపాయల పెన్షన్ పథకాలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలోమండలకన్వీనర్ లక్ష్మిరెడ్డి, ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ వీరయ్య, జలీల్, సుబ్బయ్య, బండి వెంకటేష్, హబీబ్, గోవింద్ రెడ్డి, రావులపల్లె ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డిలక్ష్మిరెడ్డి, గంగవరం కిషోర్ రెడ్డి, పల్లె గంగాధర్, జెండాల మాబాష, గోవింద్, సుబ్బయ్య తదితర తేదేపా నేతలు, కార్యకర్తలు, నాయకులు, భారీగా పాల్గొన్నారు.

# ఇంటి పన్ను నీటి పన్ను

# చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించండి

రాయచోటి, మార్చి 30, ప్రభాత వార్త :

రాయచోటి మున్సిపాలిటి పరిధిలోని ప్రజలు మున్సిపాలిటీకి చెల్లించాల్సిన ఇంటి, నీటి, ఖాళీ జాగా పన్నులు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాల మున్సిపల్ కమీషనర్ వాసుబాబు ప్రజలను కోరారు. పట్టణంలో శనివారం వివిధ సచివాలయ పరిధిలో జరుగుతున్న ఇంటి పన్నుల వసూళ్ల ప్రక్రియను మున్సిపల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లిఖార్జున, సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. అధిక బకాయిలు ఉన్న ఇంటి దుకాణ యజమానులతో ఆయన మాట్లాడారు. వడ్డీ మినహాయింపుతో చెల్లించేందుకు రేపు ఒక్క రోజు మాత్రమే అవకాశం ఉందని, ఏప్రిల్ 1 నుండి వడ్డీతో చెల్లించాల్సి వస్తుందని వివరించారు.

## చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన కామిశెట్టి బాబు



ప్రొద్దుటూరు, మార్చి 30, ప్రభాతవార్త: టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో కామిశెట్టి సుబ్రమణ్యం(బాబు) శనివారం టిడిపిలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులుగాపనిచేసిన కామిశెట్టి బాబు ఇటివల తన వ్యక్తిగత కారణాల చేత పార్టీ సభ్యత్వానికి, పట్టణ అధ్యక్ష పదవికి రాజీనామ చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరుకి విచ్చేసిన నారా చంద్రబాబునాయుడు సమక్షంలో స్థానిక టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు. రాబోయే ఎన్నికలలో ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని,కృషి చేయాలని చంద్రబాబు సూచించినట్లు కామిశెట్టి బాబు పేర్కొన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళి

## ఉల్లంఘనపై 624 ఫిర్యాదులకు 602 పరిష్కారం

### - రూ. 79.54 లక్షల విలువైన నగదు, లిక్కర్ ఇతర వస్తువులు సీజ్

### - జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్

రాయచోటి, మార్చి 30, ప్రభాత వార్త :

జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై మొత్తం 624 ఫిర్యాదులు అందగా 602 ఫిర్యాదులకు పరిష్కారం అందించాలమని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే రాయచోటి కలెక్టర్ నందు జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రం ద్వారా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించి వేర్వేరు ఫిర్యాదుల వేదిక ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారుల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరరఉగుతుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు మొత్తం 624 ఫిర్యాదులలో 602 ఫిర్యాదులను పరిష్కరించగా 22 ప్రగతిలో ఉన్నాయి.

## శాశ్వత ఉద్యోగులకే పోలింగ్ విధుల బాధ్యతలు

### - ఎన్నికల సంఘం నిర్ణయం



రాయచోటి, మార్చి 30, ప్రభాత వార్త :

దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ కేంద్రంలో పని చేయడానికి శాశ్వత ఉద్యోగులకే ఉండాలని ఎన్నికల సంఘం జిల్లాల సంబంధిత అధికారులు ఆదేశించింది. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా కేవలం ఓటర్లకు సిరా మార్కును ఆదేశించారు. ఉపాధ్యాయుల సంఖ్య తక్కువగా ఉన్నందున వివిధ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా పోలింగ్ బాధ్యతలు అప్పగించాలని ఎన్నికల సంఘం ఆదేశాల్లో పేర్కొంది.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



ముద్దనూరు, మార్చి 30, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం ఉప్పులూరు గ్రామంలో నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్. ముద్దనూరు గ్రామానికి చెందిన సునీల్ యాదవ్, మౌనికల నిశ్చితార్థ వేడుకలలోపాల్గొని ఆయన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాగం శ్రీధర్, మునెయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల వద్ద అల్లర్లు సృష్టిసే కఠించాలని తప్పవు

లక్కిరెడ్డిపల్లె, మార్చి 30,ప్రభాతవార్త:

గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల వద్ద మద్యం సేవించి అల్లర్లు సృష్టిస్తే కఠించిన తప్పవని లక్కిరెడ్డిపల్లె సిఐ జీవన్ గంగనాద్ బాబు పేర్కొన్నారు శనివారం మండలంలోని పాలెం గొల్లపల్లి చింతకుంట వాండ్లపల్లి రెడ్డివారిపల్లి లక్కిరెడ్డిపల్లె గ్రామాలలో స్పెషల్ కమాండర్ పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవచ్చని ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని ఆయన ఓటర్లరు ధైర్యాన్ని ఇచ్చారు ఓటు అనేది ప్రజాస్వామ్యాన్ని నిలబెడుతుందని మీ ఓటు నిర్భయంగా వినియోగించుకోవచ్చని అన్నారు ఎలక్షన్ సమయంలో పల్లెల్లో కొత్త వ్యక్తులు కనిపించిన అనుమానం వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు రాత్రి వేళల్లో మద్యం సేవించి అల్లర్లు సృష్టిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని ఓటర్లను సూచించారు ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవచ్చని సీఐ తెలియజేశారు ఈకార్యక్రమంలో ఎస్ఐ విష్ణువర్ధన్ హెడ్ కానిస్టేబుల్ రాంప్రసాద్,గోపి నాయక్ స్పెషల్ పోలీసులు పాల్గొన్నారు.



## అనంతరాజపేటలో ఎన్నికలపై అధికారులతో సమీక్ష

రైల్వేకోడూరు,మార్చి 30,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు మండలంలోని అనంత రాజుపేట ఉద్యాన కళాశాలలో సార్వత్రిక ఎన్నికలపై ఆర్వో లీలారాణి ఎన్నికల నియమావళికి సంబంధిత అధికారులతో సమీక్షించారు.ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధన మేరకు నడుచుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్వో శివరాముడు డిటి అమరేశ్వరి ఆర్ఐ రాజశేఖర్ ఎన్నికల అధికారి సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వరస్వామి గుడిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

రైల్వేరోడూరు,మార్చి 30,ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నట్టణంలో శనివారం ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు వైసీపీ నాయకులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండ దఫా సీఎంగా తనను ఐదువు సారి ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రత్యేక పూజలు చేసినట్లు ఆయన తెలిపారు.రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ది పథంలో నడిపించాలని తనకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కలియుగ ప్రత్యేక దైవాన్ని వేడుకుని తాను పెనగలూరు మండలం నుంచి ప్రచార పర్వాన్ని ప్రారంభించినట్లు కొరముట్ల శ్రీనివాసులు పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి పంజం సుకుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ రామిరెడ్డి బుజారెడ్డి, పుల్లంపేట వైసీపీ సీనియర్ నాయ కులు కొల్లం గంగిరెడ్డి,ఉపసర్పంచ్ తోట శివ సాయి.సర్పంచులు హరికృష్ణ రెడ్డి,తుమ్మ రాజు సుబ్రహ్మణ్యం రాజు,గోపి,దార్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఘన స్వాగతం



పీలేరు. మార్చి 30 ప్రభాతవార్తః నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలోని చింతపర్తిలో తెదేపా, జనసేన, బీజేపీ నాయకుల సమక్షంలో మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు,. పార్టీ కార్యకర్తలు నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రాజంపేట ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున తమ మద్దతుగా గజమాల హారతితో ఘన స్వాగతం పలికారు. సుమారు 150కి పైగా వాహనాలు తమ వెంట కలికిరి వరకు వెళ్లి మద్దతు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచి మహితాశేషాద్రి పెట్రోలు బంకు జమీర్, ద్వారకనాథరెడ్డి, లంకిరెడ్డిపల్లె మధు నాయుడు, నరసింహారెడ్డి, మంచూరు సర్పంచి సురేష్, గిరిబాబు, జెకె.నాయుడు, ఆది, రామమోహన్, సూర్యప్రకాష్, చంద్రబాబునాయుడు, గురుప్రసాద్, ఆది, మహేష్, జనసేన నవీన్, ప్రభు, లక్ష్మీనారాయణ, జాహ్నవి, చెన్నకేశవ, సబితా, భాస్కర్‌రెడ్డి, కెవిరెడ్డి, కంభం నిరంజన్‌రెడ్డి, వంశీ శంకర్‌రెడ్డి, పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, తెదేపా కుటుంబ సభ్యులు,జనసే, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పులివెందులలోనే ఉంటూ.. కార్యకర్తలకు అండగా ఉంటా

పులివెందుల, మార్చి 30, ప్రభాతవార్త ః

పులివెందులలోనే నివాసం ఉంటున్నానని, కార్యకర్తలకు ఏం జరిగినా క్షణాల్లో అక్కడికి చేరుకుని అండగా ఉంటానని, దొంగ ఓట్లు పడకుండా దమ్ముంటే వైఎస్ ఆర్‌సీపీ నాయకులు పోలింగ్ చేయాలని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందులలోని టీడీపీ కార్యాలయంలో శనివారం మున్సిపాలిటీ పరిధిలోని తెదేపా నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రతి పోలింగ్ కేంద్రంలో ఏజంట్లు సైక్లింగ్ జరగకుండా సజావుగా జరిగేలా పోరాడాల్సిన అవసరం ఉందని, అలా చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. ప్రస్తుతం పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన, ప్రభుత్వంపైన తీవ్ర వ్యతిరేకత ఉందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ముందుకు పోవాలన్నారు. అపనమ్మకంతో, అజాగ్రత్తతో పని చేయవద్దని, తనపై నమ్మకం ఉంచండి కష్టపడిన వారికి 100శాతం మేలు చేస్తానన్నారు. ఐకమత్యంతో ముందుకు వెళ్తే ఫలితం కూడా మనవైపు ఉంటుందన్నారు. వైకాపా వారు పులివెందుల నియోజకవర్గంలో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, అందుకు నిదర్శనం తెదేపా నాయకుడైన నగరిగుట్ట మహేష్‌ను చంపిన వారే ఆయన భార్యను ప్రలోభాలకు గురి చేసి పార్టీలోకి చేర్చుకున్నారన్నారు. ఇన్నిరోజులు తాము అభివృద్ధి చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని, వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులు చేసి ఉంటే కార్యకర్తలకు నియోజకవర్గ పరిధిలో లక్షల రూపాయలు ఎందుకు పంచుతున్నారని ఆయన ప్రశ్నించారు. వైఎస్ఆర్‌సీపీ దిగజారిపోయిందన్నారు. సింహాద్రిపురం నుండి పులివెందులకు వచ్చి చేరుతున్నానని, కాబట్టి ఎటువంటి అపనమ్మకం లేకుండా కార్యకర్తలు ధైర్యంగా కృషి చేయాలన్నారు. పోలింగ్ రోజు ప్రతి టీడీపీ ఏజంటు చేసే కష్టంపైనే విజయం ఆధారపడి ఉంటుందన్నారు. ఇప్పటికే పట్టణంలో పన్నుల భారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున పట్టణ ప్రజానీకం మన్ననలు పొందడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. టీడీపీ ఇంటింటి ప్రచారం వెళ్లినప్పుడు గతంలో పట్టణ వాసులు తలుపులు వేసుకునే వారని, ప్రస్తుతం మన కోసం ఎదురుచూసే స్థితికి ప్రజానీకం ఉన్నారన్నారు. సజావుగా ఓట్లు వేసే స్వేచ్ఛను కలిగించాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఎన్నికల ప్రచారం చేస్తూ టీడీపీ అభ్యున్నతికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. రూపాయి పంచకుండా, దొంగ ఓట్లు వేయకుండా దమ్ముంటే వైఎస్ఆర్‌సీపీ నాయకులు పోలింగ్ నిర్వహించాలని వైఎస్ఆర్‌సీపీ నాయకులకు ఆయన సవాల్ విసిరారు. టీడీపీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని,



- వైఎస్ఆర్‌సీపీకి దమ్ముంటే దొంగ ఓట్లు పడకుండా పోలింగ్‌కు సహకరించాలి
- ప్రచారం చేసుకోవడానికి వ్యక్తులే కరువైన వైఎస్ఆర్‌సీపీ
- టీడీపీలో కష్టపడిన వారికే పదవులు కేటాయిస్తాం
- మున్సిపాలిటీ తెదేపా సమావేశంలో టీడీపీ అభ్యర్థి బీటెక్ రవి

మున్సిపల్ పరిధిలో మీకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. అటువంటి వారికే టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పదవులు ఇస్తామన్నారు. అంతకుముందు టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి టీడీపీ కార్యకర్త తన సొంత పనిలాగ కష్టపడి ఈ 42రోజులు పనిచేయాలని, ఎవరూ కూడా వెనకంజ వేయరాదని, విజయం మన ముందు ఉందని, దాన్ని కష్టపడి సాధించుకోవడమే లక్ష్యమన్నారు. మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో గత కొన్ని సంవత్సరాలుగా టీడీపీ కోసం చాలామంది కష్టపడుతున్నారని, వారికి బీటెక్ రవి అండగా ఉండాలని కోరారు. ఇందుకు స్పందించిన బీటెక్ రవి కార్యకర్తలకు పూర్తిస్థాయిలో ఉండగా ఉంటానని, హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొరియర్ ప్రసాద్, తూగుట్ల సిద్ధారెడ్డి, మైనార్టి నాయకులు మహబూబ్‌బాషా, నల్లగారి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అభివృద్ధికై కృషి చేసిన

# వారికి సముచిత స్థానం కల్పిస్తా

## టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు



ప్రొద్దుటూరు, మార్చి 30, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని వారికి అండగా ఉంటానని టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు భరోసా కల్పించారు. శనివారం ప్రజాగళం సభలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసమ ఐవిఆర్ఎస్ సర్వే పలు దఫాలుగా నిర్వహించానని నంద్యాల వరదరాజుల రెడ్డి అభ్యర్థిత్వాన్ని ఎక్కువ శాతం కోరుకున్నకారణంగా ప్రజాభిప్రాయం మేరకు తానే స్వయంగా టిడిపి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేశానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ జెండా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అండగా నిలిచి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని రెండు సార్లు జైలుకువెళ్లి వచ్చిన ప్రవీణ్‌కుమార్ రెడ్డికి తాను అండగా ఉంటానని తన భవిష్యత్తును తాను బాధ్యతగా తీసుకుంటానని పేర్కొన్నారు. అలాగే సీఎం సురేష్‌నాయుడు కుటుంబం పార్టీకి అన్ని రకాలుగా ఉండగా ఉందని సురేష్ భవిష్యత్తుతన బాధ్యత అన్నారు. మైనార్టీ నాయకులు ముక్తియార్‌కు కూడ అండగా ఉంటారని సముచిత స్థానం కల్పిస్తారని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా ప్రొద్దుటూరులో తెలుగుదేశం పార్టీ జెండా రాబోయే ఎన్నికలలో ఎగిరేలాకృషి చేయాలని పిలుపునిచ్చారు.

## చంద్రబాబు మాటలు నమ్మవద్దు-ఎమ్మెల్యే



దువ్వూరు, మార్చి 30, ప్రభాతవార్త: గత ఎన్నికల మాదిరిగానే ఈ ఎన్నికలలో కూడ తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు అనేక వాగ్దానాలు చేస్తున్నారని అతని మాటలు నమ్మవద్దని మైదుకూరు శాసనసభ్యులు ఎస్.రఘురామిరెడ్డిఅన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న శింగనపల్లె, కృష్టియన్ వాడ, దువ్వూరులోని ఎస్సీ కాలనీలలో ఆయన పర్యటించారు. ఈ సంధర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వైకాపా పాలనలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని గురించి వివరించారు. గత ఎన్నికలలో ఇచ్చిన హామీలలో 98శాతం నెరవేర్చిన ఘనత సీఎందే అన్నారు. చంద్రబాబు గతంలో డ్వాక్రా రుణమాఫి, రైతు రుణమాఫి చేస్తానని హామి ఇచ్చాడనిఆ హామీని నెరవేర్చలేదన్నారు. ప్రస్తుతం అలాంటి వాగ్దానాలతోనే తిరిగి ఎన్నికల్లోకి వస్తున్నాడని ఆయన మాటలు ఎటువంటి సమయంలో నమ్మరాదన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి తిరిగి వైకాపా పాలన వచ్చే విధంగా చూడాలన్నారు. దువ్వూరులోని ఎస్సీ కాలనీకి చెందిన కొందరూ వైకాపా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీఏకానాల జయచంద్రారెడ్డి, జడ్పీటీసీ కృష్ణయ్య, తుమ్మల వెంకటకొండారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఇరగంరెడ్డి పద్మనాభ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన బాలసుబ్రమణ్యం

## -బత్యాలతో ఎలాంటి విభేదాలు లేవు



రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

రాజంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం శనివారం ప్రొద్దుటూరు కి వచ్చిన పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కలిశారు. టికెట్ ఇచ్చినందుకు చంద్రబాబుకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పరిస్థితుల గురించి పార్టీ అధినేత బాలసుబ్రమణ్యం తో చర్చించారు. అందర్నీ కలుపుకొని పనిచేయాలని సూచించారు. చంగల్ రాయుడు విషయాన్ని పార్టీ చూసుకుంటుందని చెప్పినట్టు సమాచారం. చంద్రబాబును కలిసిన అనంతరం బాలసుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ చంగల్ రాయుడు తో ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. రాజకీయాల్లో తనకు బత్యాల గురువు అని పేర్కొన్నారు. లో ఆయనను కలుపుకొని పనిచేస్తానని అన్నారు. రాజంపేటలో అందరినీ కలుపుకొని పార్టీ విజయం సాధించడం ఖాయమని బాలసుబ్రమణ్యం ధీమా వ్యక్తం చేశారు

## అనాధలకు అన్నదానం చేయడం చాలా సంతృప్తికరం



ముద్దనూరు, మార్చి 30, ప్రభాతవార్త: అనాధలకు అన్నదానం చేయడం చాలా సంతృప్తికరం అని స్థానిక డాక్టర్ నవ్య జ్యోతిరెడ్డి అన్నారు. డాక్టర్ నవ్య జ్యోతిరెడ్డి నానమ్మ చింత సుభద్రమ్మ మొదటి వర్ధంతి సంధర్భంగా శనివారంమంగపట్నం ఏసు కరణాలయంలో 60 మంది నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రార్థించే పెదవుల కన్న సాయం చేసే చేతులు మిన్న అని, అనాధలకు అన్నదానం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ఏదైనా కార్యక్రమం ఉన్న నిరాశ్రయులకు అన్నదానం చేయాలని, అంతే కాకుండా తమకు చేతలైన సాయం చేయాలని ఆమె కోరారు. ఈ సంధర్భంగా ఫాదర్ ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమంలో అంజీ యాదవ్, సుధాకర్,రమణ, సూర్య రిపోర్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

## నడవండి ...నడిపించండి

## రాజంపేటలో మారథాన్ వాక్

రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

నడుచు... నడిపించు...ఆరోగ్యమే మహాభాగ్యం... నినాదాలతోరాజంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం రాజంపేట పాత బస్ స్టాండ్ నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానం వరకు మారదాం 2కెమారథాన్ కార్యక్రమం నిర్వహించారు... ఈ కార్యక్రమం రాజంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే శరత్ కుమార్ రాజు ఆధ్వర్యంలో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు, స్కౌట్ విద్యార్థులు, స్కేటింగ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శరత్ మాట్లాడుతూముఖ్యంగా నడక వల్ల అనేక రుగ్మతల నుంచి రక్షింపబడతారని అన్నారు.ఉదయమే కనీసం అరగంట నడవడం వల్ల మనిషికి మంచి ఆరోగ్యం చేకూరుతుంది అన్నారు.ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రతి రోజు వ్యాయామం చేయాలన్న సంకల్పంతో ప్రజలలో చైతన్యం తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వాకర్లు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులపై పక్కాగా అవగాహన ఉండాలి

## రాజంపేట రిటర్నింగ్ అధికారి మోహన్ రావు



రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

వచ్చే సార్వత్రిక ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి అధికారి వారికి అప్పగించిన అంశాలపై పక్కాగా అవగాహన ఉన్నప్పుడే ఎన్నికలు సజావుగా జరుగుతాయని రాజంపేట రిటర్నింగ్ అధికారి మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గంలో కీలక విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులను సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరో మాట్లాడుతూ.... 469 మంది ప్రిసైడింగ్ అధికారులకు, ఏపిఓ లకు రెండు విడతలగా ఉదయము 235 మందికి, మధ్యాహ్నం 234 మందికి శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. శిక్షణలో అధికారులు పూర్తిగా ఎన్నికల విధులపై పట్టు సాధించాలన్నారు. ఎన్నికల సందర్భంగా రాజకీయ పక్షాల వారు ఎలాంటి సందేహాలు స్పష్టంగా సమాచారం ఇవ్వాల్సి ఉంటుందన్నారు. అవగాహన లేకపోతే ఇబ్బందులు పడతారన్నారు. అందుకే శిక్షణ తరగతుల్లో పూర్తిగా ఎలాంటి అనుమానాలు వచ్చినా నివృత్తి చేసుకొని ఎన్నికల విధులకు సిద్ధంగా ఉండాలన్నారు.

## కిరణ్‌కుమార్‌రెడ్డితో తంబళ్ళపల్లె అభ్యర్థి జయచంద్రారెడ్డి

మదనపల్లె, మార్చి 30 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట పార్లమెంటు బిజెపి ఎంపి అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని తంబళ్లపల్లె ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి కలిశారు. శనివారం ఎంపి అభ్యర్థి




బెంగుళూరు నుంచి వయా మదనపల్లె మీదుగా కలికిరికి వెళ్ళారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపి అభ్యర్థిని కలసి పార్టీ విజయాల పట్ల చర్చించుకొన్నారు. త్వరలోనే తాను తంబళ్ళపల్లెలో పర్యటించి రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరిని కలుస్తానని సూచించినట్లు తెలిపారు. అనంతరం కలికిరిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎంపి అభ్యర్థితో పాటు ఎమ్మెల్యే అభ్యర్థి దాసరపల్లె జయచంద్రారెడ్డి పాల్గొన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి స్వాగత కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆంజినేయరెడ్డి, మస్తాన్‌రెడ్డి, మంత్రి గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## సుగవాసి ప్రసాద్ సమక్షంలోసుండుపల్లెలో టిడిపిలో చేరిక

రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త

సుండుపల్లె మండలం పొలిమేరపల్లె టీకుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చే రారు.శనివారం రాజంపేట నియోజకవర్గం టి సుండుపల్లె మండలం పొలిమేరపల్లె కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలు కుటుంబాలు సుగవాసి ప్రసాద్ బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ రెడ్డి శేఖర్ రాజు,మహేష్, ఖాదర్ వలీ, శ్రీనివాసులు, అశోక్ కుమార్, రవి, రాజశేఖర్, జె.చంద్రశేఖర్, కె .నాగయ్య, జి .చంద్రశేఖర్, ఎం , వై.సురేష్,కృష్ణయ్య, కె.రెడ్డి రామరాజు, జి.రెడ్డి శేఖర్, వై .శ్రీకాంత్,వై. రాంప్రసాద్, సి .మల్లికార్జున, వెంకటరమణ, ఎన్ .వెంకటకృష్ణ, పి .విష్ణు, జె.నర్సింహులు తదితరులు పాల్గొన్నారు



## ఆదర్శ కళా నిలయం ఉగాది పురస్కారాలు

## శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పురస్కారాలు



స్వర్ణనంది పురస్కారంతేది 14 4 2024 డా.దేవులపల్లి రామానాజరావు ఆడిటోరియం తెలంగాణ సారస్వత పరిషత్ భవనం కోఠి హైదరాబాద్ ఇతర వివరాలుకు 99513235828




## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీవో

## 5 సంవత్సరాలుగా చలివేంద్రం కొనసాగింపుపై అభినందన :

## ఆర్డీవో ఆకుల వెంకటరమణ

బద్వేలు అర్బన్, మార్చి 30 ప్రభాతవార్త

బద్వేలు పట్టణంలో శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయం తరపున మైదుకూరు రోడ్డు ఆర్అండ్‌బి బంగ్లా వద పలువురు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆర్డీవో ఆకుల వెంకటరమణ ,ఆర్యవైశ్యవర్తక సంఘం అధ ్యక్షులు కేవి.సుబ్బారావు, ఏపీయూజే డబ్ల్యుజే అధ్యక్షులు భూమిరెడ్డి వెంకటేష్, జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ పబ్బతి చంద్రశేఖర్‌తో పాటు పలువురు ఆర్యవైశ్యులు ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో ఆకుల వెంకటరమణ మాట్లాడుతూ రోజురోజుకు అధికమవుతున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని కూల్ ఫ్రిజ్ ద్వారా చల్లని మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు అనంతరం మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఫ్రిజ్‌కు సహకరించిన సగళా వెంకటసుబ్బరాయుడు, చలివేంద్రానికి సహకరించిన బీజేఎస్ కళాశాల ప్రిన్సిపాల్ బైసాని శివశంకర్‌రెడ్డి,తులసి వెంకట శివనారాయణ, పబ్బతి చంద్రశేఖర్, మణ్యం కోదండ రామిరెడ్డి, మడకల రామిరెడ్డి, భూమిరెడ్డి వెంకటేష్‌లతో పాటుపలువురు దాతలను శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొలిశెట్టి సుబ్బారావు, చాటకొండు వెంకటసుబ్బయ్య, మేధాహల్ భార్గవ్, పసుపుల రవిశంకర్, తుమ్మలపెంట సురేష్‌బాబు, బ్రహ్మదేవుని యర్రంరెడ్డి, పెద్ది సుధాకర్, ఆలయ పూజారీ వీరేశాచారి, కొలిశెట్టి చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.





## కూటమి అభ్యర్థి గెలుపునకు

# నాయకులు కీలకంగా పనిచేయాలి

ఈ మేరకు శనివారం మున్సిపాలిటీ పరిధిలోని చెన్నంపల్లె ఆర్ఆర్ కన్వెషన్ హాలులు ఏర్పాటు చేసిన మూడు పార్టీ నాయకుల సమ్వయ సమితి సమావేశాన్ని ఉద్దేశించియువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో కూటమితో జతకట్టి అధిష్టానం నిర్ణయించిన అభ్యర్తులను గెలిపించి వారికి బహుమతిగా ఇవ్వాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్న, కడపజిల్లా బీజేపీ అధ్యక్షులు వంగళ శశిభూషణ్‌రెడ్డి, కడప బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బొమ్మన సుబ్బరాయుడు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, జనసేన అధ్యక్షులు సుంకర శ్రీనివాసులు, భూపాల్‌రెడ్డి, వెంగళరెడ్డి, శింగసాని విజయ్‌కుమార్ (బుజ్జి), బీజేపీ, జనసేన, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నీరు, పరిశ్రమలు, తగిన మౌళిక వసతులతో

వారి ఖాతాలో జమచేస్తామన్నారు. అంతేకాకుండా ప్రతి బిడ్డకు ప్రతి సంవత్సరం 15వేల నగదు జమచేస్తామన్నారు. రైతుల కోసం పెట్టుబడి సాయం కింద 20వేల రూపాయలు ఇస్తామన్నారు. బిందు సేద్యం కింద రైతులకు 90శాతం సబ్సిడీ అందించి రాయలసీమ రత్నాల సీమగా మారుస్తానన్నారు. అలాగే వ్యవసాయ పనిముట్లు సబ్బిడీతో అందిస్తామన్నారు. జగన్ క్విట్ సేవ్ రాయలసీమ అని పిలుపునిచ్చారు. కడపపార్లమెంట్ నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభ్యర్థిగా సీ.భూపేష్ రెడ్డి, ప్రొద్దుటూరు నియోజకర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నంద్యాల వరదరాజుల రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రొద్దుటూరుపట్టణాన్ని అభివృద్ధి చేయడం తన బాధ్యతగా తీసుకుంటానన్నారు. స్థానిక ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలిచారని విమర్శించారు. మట్కా, గుట్కా, గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్‌లలోకూడ పర్సంటేజిలు తీసుకుంటున్నారంటే వైసీసీ నాయకుల అవినీతికి అంతం లేకుండా పోయిందన్నారు. ప్రతి పనిలో పర్సంటేజీలతో ప్రజలకు గుచ్చుకుంటున్న రాచమల్లును మీ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఆయనపిలుపునిచ్చారు.